తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
13 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# కౌంటింగ్ కు సర్వం సిద్ధం

## ○ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
## ○ కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి జిల్లా కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఓట్ల లెక్కింపు గదుల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత పరిశీలించారు.ఏర్పాట్లకు సంబంధించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు.ఎక్కడ కూడా లోపం తలెత్తకుండా సమస్యలు రాకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారుల ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులో ఉన్న అభ్యర్థులను ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించబడుతుందని తెలిపారు. లెక్కింపు గదులలో అభ్యర్థులు, ఏజెంట్లు క్రమశిక్షణ పాటించాలని, అధికారుల సూచనలు పాటించాలని కోరారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ మున్సిపాలిటీ కేంద్రాలకు మూడు చొప్పున లెక్కింపు గదులు, తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు

మిగతా 2లో




# విజయోత్సవ ర్యాలీ నిషేధం..

## కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి.. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**కనగల్లు, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** ఈనెల 11న జరిగిన పురపాలిక ఎన్నికల లో భాగంగా నేడు జరిగే కౌంటింగ్ కు అన్ని భద్రత ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తెలియజేశారు. నల్లగొండ కార్పొరేషన్‌తో పాటు దేవరకొండ, మిర్యాలగూడ, చిట్యాల, చండూర్, హాలియా, నందికొండ మునిసిపార్టీలకు ఎన్నికలను జరగగా వీటికి సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో కౌంటింగ్ సజావుగా సంబంధిత అధికారులను సమన్వయపర్చి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమై

మిగతా 2లో

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టండి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, కొలిశెట్టి యాదగిరిరావు



**తుంగతుర్తి ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగం గా సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వాల వైఖరిని తప్పుపట్టారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ బడా పెట్టుబడిదారులకు ఈ దేశ సంపదను అప్పజెప్పి పేద మధ్యతరగతి వర్గాల ప్రజలపై అనేక భారాలను మోపుతున్నదని విమర్శించా రు, అనేక సంవత్సరాలు కొట్లాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల బ్రతుకులను ఆగం చేసిన చరిత్ర బిజెపి ప్రభుత్వానికి అని అన్నారు, అదే విధంగా విద్యుత్ సంస్కరణల పేరుతో రైతాంగానికి తీవ్రమైనటు వంటి ఇబ్బందులను కలిగిస్తుందని నూతన విత్తనం ఒప్పందాలను తీసుకొచ్చి రైతు నోట్లో మట్టి కొట్టిందని అన్నారు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని తొలగించి జివి రామంజి అనే పేరుతోటి ఉపాధి పథకం తీసుకొచ్చి పేదల పొట్ట కొట్టిందని విమర్శించారు, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దేశంలో యువకులకు ఉపాధి ఉద్యోగం లేక నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన పెద్ద పెద్ద పరిశ్రమలను బ్యాంకులను ఇన్సూరెన్స్‌ను రైల్వే లను చివరికి రక్షణ రంగాలను కూడా ప్రైవేట్ పనులు చేసి దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తుందని విచారణ వ్యక్తం చేశారు, నిత్యవసర వస్తువుల ధరలను విపరీతం గా పెంచడం ద్వారా అసంఘటితరంగా కార్మికులు కూడు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, కేంద్ర ప్రభుత్వం అను సరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే కార్మిక సంఘాలు మేధావులు ప్రజా సంఘాలు ప్రభుత్వంపై ఐక్యంతో పోరాటాలు కొనసాగుతాయి అని అన్నారు, ఈ సమ్మె కేంద్ర ప్రభుత్వం కనువిప్పు కలిగే విధంగా దేశవ్యాప్తంగా విజయవంతమైందని వారన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మరియు ఏఐటీయూసీ జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్ రాజారాం, బొంకూరు శ్యాంసుందర్, కోట రామస్వామి, అంగన్వాడీ వర్కర్స్ తుంగతుర్తి ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు ఖమ్మం పాటీ ధనలక్ష్మి, స్వరూప, మంగమ్మ, మంజుల, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, పళ్ళ సుదర్శన్, గడ్డం ఎల్లయ్య ,జాజుగాల్ల ముత్తయ్య, ఉప్పుల సోమయ్య, యాదగిరి, బోనాల వెంకన్న, రామచంద్రు, మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ అమాలి సంఘం నాయకులు బిల్లింగ్ వర్కర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా ఇవ్వాలంటూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

## మాజీ ఎంపీపీ, తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** యాసంగి సీజన్ మొదలై రైతులు సాగుకు సిద్ధమైన ఇప్పటివరకు అన్నదాతలకు రైతు భరోసా నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయనందుకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు మెయిన్ రోడ్ పై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, యాసంగిలో పంటలు సాగు చేసి అప్పుల ఊబి నుండి బయటపడదామన్న రైతులకు ప్రభుత్వం చేయూత ఇవ్వకపోవడంతో పంటలు సాగు చేద్దామా వద్దా అని సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు, ప్రభుత్వం రైతు భరోసా ఇస్తే పెట్టుబడి సాయం గా ఉపయోగపడుతుందని అన్నారు గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో సీజన్ ప్రారంభం కాగానే రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ అయ్యేదని దీంతో రైతులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని అన్నారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా నిధులు రాక ఎరువులు సక్రమంగా అందకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు, అప్పు తెచ్చి పంట సాగుతో పాటు ఎరువులు కొనుగోలు చేద్దామంటే యూరియా దొరకడం లేదని అన్నారు, యాసంగి సీజన్లో రైతు భరోసా నిధులు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడంతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కలిగి ఉన్నారని అన్నారు, ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేస్తుందా లేదా అనే విషయాన్ని స్పష్టంగా రైతులకు తెలియజేయాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిందని అన్నారు, పేద రైతులు యూరియా బుక్ చేయాలంటే రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు అందుబాటులో లేకపోవడం వల్ల యూరియా బుక్ చేయలేకపోవడంతో రైతుల అవస్థలు పడుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొంగరి శ్రీను, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల యాదగిరి, సర్పంచులు తప్పెట్ల ఎల్లయ్య, మాతంగి వెంకటమ్మ కర్ణాకర్, నాయకులు కొండగడుపుల నాగయ్య, పూర్ణా నాయక్, మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య, కదారి దాసు, ఎస్ కే యాకూబ్, మట్టపల్లి వెంకట్, మల్లెపాక రాములు, జటంగి రవి, పాండవుల మహేష్, కరుణాకర్, భాస్కర్, గోపగాని రమేష్, సింహాద్రి, రమేష్, వెంకన్న, ఉప్పుల నాగమల్లు, సోమేశ్ తో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు ఆదాయాన్నిచ్చే ఆధునిక పద్ధతులను అవలంబించాలి

### భద్రాద్రిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్







**టేకులపల్లి,ఫిబ్రవరి 12(జనంసాక్షి):** వ్యవసాయంలో రైతులు ఆదాయాన్నిచ్చే ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ ఆర్థికంగా ఎదగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయతీ నందు బయోచార్ (పత్తి కట్టేనుండి బొగ్గు తయారీ) తయారీ విధానం, పంట పొలాలకు బయోచార్ ఉపయోగం గురించి బేతంపూడి, తొమ్మిదవ మైలు తండా గ్రామ రైతులకు,ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంనకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా హాజరై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి కట్టునుండి బొగ్గు తయారు చేసే విధానం ( వయోచారు బొగ్గు తయారీ విధానం) గురించి రైతులకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా వివరించారు. రైతు చేనునందు ఏర్పాటుచేసిన అజోళ్ళ పెంపకాన్ని పరిశీలించినారు. ఈ పెంపకంతో ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో రైతులకు తెలిపారు.రైతులు తెలివిగా ఆధునిక వ్యవసాయం పద్ధతులు నేర్చు కోవాలని, ప్రతి రైతు కుటుంబానికి 3 నుండి 4 పద్ధతుల ద్వారా నిరంతరం ఆదాయం వచ్చే మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. కౌజు పిట్టల పెంపకం, మునగ తోట పెంపకం, చేప పిల్లల పెంపకం,పుట్టగొడుగుల పెంపకం,తేనెటీగల పెంపకం కూరగాయల పెంపకం, మేకల పెంపకం లాంటి వనరుల ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన,ఎంపీడీవో బైరు మల్లేశ్వరి, తాహాసిల్దార్ లంకా వీరభద్రం, బేతంపూడి, తొమ్మిదో మైలు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు ఊకే సునీత, బానోతు పూర్ణ, ఎంపీ ఓ గాంధీ, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, డి ఆర్ డి ఏ కన్సల్టెంట్ రాజు, అదనపు కార్యక్రమ అధికారి కాళంగి శ్రీనివాస్, ఇంజనీర్ లు తిరుపతయ్య,గణేష్, ఉపాధి హామీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ కు సర్వం సిద్ధం

రెండు చొప్పున లెక్కింపు గదులు మొత్తం 13 లెక్కింపు ప్రజలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఆయా గదులలో వార్డులు, బ్యాలెట్ల ఆధారంగా లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఓట్ల లెక్కింపులో సమర్థవంతంగా విధులు నిర్వహించే సిబ్బందిని కేటాయించామని పేర్కొన్నారు. లెక్కింపు గదులలో పూర్తి భద్రతతో బారికేడింగ్ చేసి, సీసీటీవీ నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.లెక్కింపు కేంద్రాలలోకి ఎవరు కూడా సిరా సీసా, వాటర్ బాటిల్స్ మంటను ప్రేరేపించే వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని తెలిపారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ లెక్కింపు కేంద్రం వద్ద ఐదు అంచెల పోలీసు భద్రతను ఏర్పాటు చేశామని,కళాశాల ప్రాంగణమంతా పోలీసు భద్రతలో ఉందని తెలిపారు. లెక్కింపు విధులు నిర్వర్తించే సిబ్బంది, లెక్కింపుకు వచ్చే అభ్యర్థులు, ఏజెంట్లు, అధికారుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు బ్యాలెట్ బాక్స్ స్ట్రాంగ్ రూమ్ లో వద్ద పోలీసులతో పహారా నిర్వహిస్తున్నామని తెలిపారు. లెక్కింపు గదులు పూర్తి భద్రతలో ఉన్నాయని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్,డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య, తహసిల్దార్ కృష్ణయ్య, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖానాపురం హవేలీ లో సమ్మె సక్సెస్

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి



**ఖమ్మం టౌన్ , జనవరి 12 (జనంసాక్షి)** గురువారం దేశవ్యాప్తంగా వివిధ యూనియన్లు, కార్మికసంఘాలు, రైతు, కూలి సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా ఖానాపురం హవేలీ పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వం బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా జయప్రదం చేశారని సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి తెలిపారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక రకాల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ఉన్నాయని, వెంటనే ఆ లేబర్ కోడ్స్ ను ఉపసంహరించుకోవాలని, ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు ఉద్యోగులు అనేక రకాలుగా నష్టపోతారని, కార్మికులకు పని భారం పెరగడమే కాకుండా పని భద్రత కూడా లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి రమ్య, దొంగల తిరుపతిరావు, ఖానాపురం హవేలీ నాయకులు కర్ల వీరస్వామి, వేదగిరి మురహరి, మన్నెం హనుమంతరావు, గొర్రె ముచ్చు నాగేశ్వరరావు, కుర్రి రవి మహిళా సంఘం నాయకులు కత్తుల అమరావతి, తాళ్లపూడి మంగమ్మ, రైతు సంఘం నాయకులు చిలకల వెంకటేశ్వర్లు, జట్ల ఆనందరావు, పోతురాజు వెంకటి, తోట నాగరాజు, తాతా తిలక్నాథ్, తదితరులు పాల్గొన్నారు.





### ఉండేటి ప్రసాద్ కు నివాళులర్పించిన

# బిఆర్ఎస్ నాయకులు

**టేకులపల్లి,ఫిబ్రవరి 12(జనంసాక్షి):** మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలంలోని ప్రముఖ బిఆర్ఎస్ నాయకులు, సర్పంచులు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బిఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి, బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, భూక్య దళిసింగ్ నాయక్ లు మాట్లాడుతూ ప్రసాద్ రాజకీయాలకతీతంగా అందరి వాడిలా మెలిగేవాడని, ప్రతి ఒక్కరిని పలకరిస్తూ చాలా మర్యాదపూర్వకంగా, స్నేహ స్వభావంతో ఉండేవారని, వారితో ఉండే అనుబంధాన్ని గుర్తు చేశారు. స్వగృహంలోని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బోడ బాలు నాయక్, గుగులోతు లక్ష్మా నాయక్, బానోతు రామా నాయక్, భర్మవత్ శివకృష్ణ, స్థానిక నాయకులు కుమ్మరి కిరణ్ కుమార్, మాలప్రోలు జయరాజు, ఉండేటి ఇర్మియ, బానోతులకు పతి, కుమ్మరి చౌదరి, కేలోతు రామ్ కుమార్, బల్లెం సురేష్, కొట్టే సురేష్, బొడ్డు రాము, కాలే పందు తదితరులు ఉన్నారు.

### సంస్థ అభివృద్ధి-ఖమ్మం రీజియన్ బలోపేతంపై

# మేధో మథన కార్యక్రమం



**ఖమ్మం, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** సంస్థ మరియు ఖమ్మం రీజియన్ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడం, ఆదాయ వృద్ధి సాధించడం, వ్యయాలను నియంత్రించడం లక్ష్యంగా టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ ఖమ్మం ఆధ్వర్యంలో మేధో మథన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సమావేశం ఫిబ్రవరి 13న ఉదయం 11 గంటలకు ఖమ్మం నూతన బస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరగనుంది. రీజియన్ పరిధిలోని అధికారులతో కలిసి సంస్థ అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించనున్నారు. ముఖ్యంగా ఆదాయ వనరుల పెంపు, సిబ్బంది మరియు సామగ్రి వినియోగంలో సమర్థత, నిర్వహణ ఖర్చుల తగ్గింపు, ఆపరేషన్లలో లోపాల నివారణ, ఆదాయ లీకేజీల నియంత్రణ, నిరర్థక వ్యయాల తగ్గింపు, యాంత్రీకరణ మరియు సాంకేతిక వినియోగం వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్లు, ట్రాఫిక్ మరియు మెయింటెనెన్స్ సూపర్వైజర్లు, ఏడీసీలు, ఇతర విభాగాధిపతులు మరియు సంబంధిత సిబ్బంది హాజరుకానుండగా, ఖమ్మం రీజియన్‌కు చెందిన అన్ని విభాగాలు చురుకుగా పాల్గొని సంస్థ ఆర్థిక స్థితి మెరుగుదలకు సూచనలు అందించాలని రీజినల్ మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

# విజయోత్సవ ర్యాలీ నిషేధం..

మొదటగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించినట్లు తెలిపారు. మొత్తం 14 నుంచి 16 రౌండ్లు ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ కార్పొరేషన్ సంబంధించి కౌంటింగ్ల కొంత సమయం పడుతున్నందున ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా చూస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి ఫలితం 11 గంటల నుంచి 12 గంటల లోపు వెలువడే అవకాశం ఉందని సూత్రపాయంగా వెల్లడించారు.

### విజయోత్సవ ర్యాలీ నిషేధం.. ఎస్పీ శరత్చంద్ర పవార్..

మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా గెలిచిన అభ్యర్థులు అతి ఉత్సాహంతో డీజే లను ఉపయోగించి విజయోత్సవ ర్యాలీ చేయడం ఎన్నికల నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధమని ఇది ప్రతి అభ్యర్థి గమనించి సహకరించాలని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ సూచించారు. ఎవరైనా ఎన్నికల నిబ్బందులను ఉల్లంఘించి విజయోత్సవ ర్యాలీ కొనసాగించినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

**4 లేబర్ కోడ్స్, విబి జి రామ్ జీ స్కీం, విద్యుత్తు సవరణ బిల్లు, విత్తన చట్టాలను వెంటనే రద్దు చేయాలి**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**




**బీబీనగర్, ఫిబ్రవరి 12(జనంసాక్షి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి స్కీం, విద్యుత్తు సవరణ బిల్లు, విత్తన చట్టాలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని సిఐటియు నాయకులు ఉదయం నుండి కొండమడుగు, బీబీనగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో పరిశ్రమలను బంద్ చేయించి డాగ్ బంగ్లా నుండి బ్రాహ్మణపల్లి రోడ్డు అటు నుండి పోచంపల్లి రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించి చౌరస్తాలో అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. భారీగా వాహనాలు నిలిచిపోయాయి ట్రాఫిక్ క్లియర్ కావడానికి చాలా సమయం పట్టింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రారెడ్డి మాట్లాడుతూ లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదని యాజమాన్యాలకు, కార్పొరేట్ శక్తులకు యదేచ్ఛగా శ్రమ దోపిడీ చేసుకునేందుకు వీలుగా లేబర్ కోడ్స్ రూపొందించారని మండిపడ్డారు. స్వాతంత్ర్యంకు పూర్వం నుండి మన పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన 29 కార్మిక చట్టాలను పార్లమెంటులో మెజారిటీ ఉందన్న పేరుతో రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ గా రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ ఉమర్, సిహెచ్ శ్రీనివాస్, మాజీ జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, రేసు రామచంద్రారెడ్డి, బాలబోయిన జంగయ్య, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాంపల్లి భాస్కర్, మంద యాదగిరి, స్టెర్లింగ్ స్టోనెక్స్ నాయకులు పలుగుల మునీశ్వర్ రెడ్డి, బాలరాజు, అంజయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎస్కే షాహెద, శారద ధనలక్ష్మి, పద్మ, ఆశ యూనియన్ నాయకులు ఉడుత భవాని, గుర్రం బాలమణి, రాజ్యలక్ష్మి, సిహెచ్ అనిత, ఫీల్డ్ అసిస్టెంట్స్ నాయకులు బింగి నరసింహ, నాశపోయిన నరసింహ, లత, సునీత, మిషన్ భగీరథ నాయకులు జంగయ్య, కరుణాకర్, మధ్యాహ్న భోజనం నాయకులు వసంత, పద్మ లతో పాటు పాశం బాలయ్య, సిలివేరు రమేష్, మార్కండేయ, తాళ్ల అనూష, పావని, సరస్వతి, లావణ్య, సుజాత, రామారావు, లోక్దాస్ పవన్, బండారు భగత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ చైర్మన్ స్థానాలు బీసీలకే ఇవ్వాలి

- బీసీ జనాభా 56% ఉన్న నేపథ్యంలో న్యాయమైన ప్రాతినిధ్యం ఇవ్వాలి
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి



**భువనగిరి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల జరిగిన మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో జనరల్ కేటగిరీగా ప్రకటించిన చైర్మన్ స్థానాలను బీసీ వర్గాలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం గట్టిగా డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిం చిన జనాభా లెక్కల ప్రకారం బీసీల శాతం 56 శాతంగా అధికారికం గా వెల్లడించ బడిందని ఆయన గుర్తు చేశారు. ఇంత పెద్ద జనాభా వాటా కలిగిన వర్గానికి రాజ కీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడం ప్రభుత్వం మీదున్న రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముందు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, టికెట్ల కేటాయింపులో ఆ హామీని పూర్తి స్థాయిలో నిలబెట్టుకోలేక పోయిందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో కనీసం జనరల్ కేటగిరీగా ప్రకటించిన చైర్మన్ స్థానాల్లోనైనా బీసీలకు అవకాశం కల్పించడం ద్వారా సామాజిక సమతౌల్యం సాధించాలని కోరారు. ఇది కేవలం రాజకీయ డిమాండ్ కాదని, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న చట్టబద్ధమైన పోరాట మని నరసింహ స్వామి పేర్కొన్నారు. బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతి నిధ్యం లభించకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటుందని హెచ్చరించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజ్యాంగ స్ఫూర్తి వంటి విలువలను ప్రభుత్వం ఆచరణలో నిరూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జనరల్ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, సామాజిక న్యాయం సార్థకం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాటం ఆగదు

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్**




**భువనగిరి, ఫిబ్రవరి 12(జనంసాక్షి)** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కన్నెర్ర చేస్తూ దేశవ్యాప్త కార్మిక సంఘాల జాతీయ సమ్మెలో భాగంగా భువనగిరి పట్టణంలో సిఐటియు , కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక మహా ప్రదర్శన సాయిబాబా గుడి నుండి ప్రారంభమై పాత బస్టాండ్, గంజ్, మెయిన్ రోడ్డు , మీదుగా జగ్జీవన్ రామ్ చౌరస్తా వరకు మహా ప్రదర్శన కొనసాగింది .అనంతరం దాసరి పాండు అధ్యక్షతన జరిగిన సభలో కార్మికుల సమ్మెకు మద్దతుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి జహంగీర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే లక్షలాదిమంది కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చిందని అన్నారు, ఈ లేబర్ కోడ్ల వల్ల మేనేజ్మెంట్కు కార్మికులు కట్టు బానిసల్లా ఊడిగం చేసే కార్పోరేట్ శక్తులకు ఏదేచ్ఛగా శ్రమ దోపిడీ చేసుకునేందుకు వీలుగా ఈ లేబర్ కోళ్లు తెచ్చిందని అన్నారు. ఈ లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల పని చేయాల్సి వస్తుందని, కార్మికులు సంఘం పెట్టుకొని హక్కు, తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో కార్మికుల భద్రత ఎండమావిగా మారుతుందని వీటిని రద్దయేంతవరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధిని సాధించిన వ్యవసాయ రంగంలోకి ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ విద్యుత్ ప్రైవేటీకరణ కోసం విద్యుత్ సవరణచట్టం తీసుకొచ్చిందని తెలిపారు. ఈ విద్యుత్ సవరణబిల్లు అమల్లోకి వస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలో వ్యవసాయపంపుసెట్ల పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్న లక్షలాది మంది రైతులు ఉచితంగా పొందుతున్న కరెంటును కోల్పోయి కరెంట్ బిల్లులు చెల్లించలేక ఆత్మహత్యల పాలయ్యే ప్రమాదం ఉందని ఇప్పటికే ఆంధ్రలో స్మార్ట్ మీటర్లు పెట్టి బిల్లుల వసూళ్లకు పూనుకుంటున్నారని అక్కడి రైతాంగం తిరగబడుతుందని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పొందుతున్న పేదలు ఉచిత విద్యుత్ కోల్పోయి కరెంటు చార్జీల భారాలు మోయాల్సి వస్తుందని అన్నారు. విత్తన సవరణ చట్టం 2025 తీసుకొచ్చి విదేశీ బహుళ జాతి విత్తన సంస్థలకు తలుపులు బార్లా తెరిచిందని 100% ప్రైవేటు విత్తన సంస్థలకు దేశీయ విత్తన రంగాన్ని అప్పగించడం ద్వారా విత్తన భాండాగారంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం విత్తనోత్పత్తిలో ఇప్పటికే 20 దేశాలకు విత్తనాలను సప్లై చేస్తూ లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తుందని ఈ విత్తన చట్టం తోటి దేశీయ విత్తన కంపెనీలు మూతపడతాయని అదేవిధంగా విదేశీ జన్యు విత్తనాల వల్ల అనేక రకాల కొత్త ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని దేశీ రైతులు నష్టపోతారని వెంటనే విత్తన సవరణ చట్టాన్ని ఉపసంహరించు కోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాన్ని స్థానంలో విబిజి రాంజీ అనే స్కీమ్ తెచ్చి గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని రద్దుచేసి 90% కేంద్ర ఇవ్వాల్సిన నిధులని 60 శాతాన్ని కుదించి రాష్ట్రాలపై 40 శాతం నిధిలిస్తేనే ఉపాధి పనులు చేపట్టాలనేటువంటి కొత్త నిబంధనలు తీసుకొచ్చి రాష్ట్రాలపై పెను భారాన్ని మోపిందని తద్వారా ఉపాధి పనికి మంగళం పాడాలని చూస్తున్నదని గ్రామీణ పేదలని పొట్ట గొట్టే ఇలాంటి దుర్మార్గమైన విధానాలపై వ్యవసాయ కూలీలు రైతాంగం కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, సామాజిక వేత్త బట్టు రామచంద్రయ్య జుఈ జిల్లా అధ్యక్షులు ఎం , యాదయ్య,టిఆర్ఎస్కెవి జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, హెచ్ఎంఎస్ జిల్లా కార్యదర్శి తీగల మధు, సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు మాతయ్య, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు రమా కుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కసగోని లలిత, హమాలీ యూనియన్ నాయకులు రమేష్, ఏఐటీయూసీ నాయకులు లక్ష్మయ్య, ప్రజా ఫ్రంట్ నాయకులు మహేష్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బొల్లేపల్లిస్వామి, నాయకులు అరుణ, శంకర్, రమేష్, స్వామి, సత్తయ్య, సరిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈ ర్లపల్లి ముత్యాలు, మచ్చ భాస్కర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు



**సూర్యాపేట (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు మహాశివరాత్రి పండుగ సందర్భంగా శైవ క్షేత్రాల దర్శనానికి వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ఈనెల 14, 15వ తేదీలలో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు సూర్యాపేట డిపో మేనేజర్ వి.సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట డిపో నుంచి శ్రీశైలంకు 14వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు, 15వ తేదీ ఉదయం 5 గంటలకు, కోటప్ప కొండకు కూడా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు.

# గ్రామ అభివృద్ధిలో రాంరెడ్డి పల్లి సర్పంచ్ తనదైన ముద్ర

**రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**



**మర్రిగూడ, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** గ్రామ అభివృద్ధిలో రాంరెడ్డి పల్లి సర్పంచ్ లపంగి నర్సింహా తనదైన ముద్ర వేస్తున్నారు. నిత్యం ప్రమాదాలకు కారణమవు తున్న మర్రిగూడ రాంరెడ్డి పల్లి రోడ్డు మార్గం,ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన సర్పంచ్ లప్పంగి నర్సింహా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. నిత్యం ప్రమాదాలు కారణం అవుతున్న రోడ్డు మార్గంలో అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో సర్పంచ్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## ముఖ్య అతిథిగా హాజరైనా గాదె కవిత నరేందర్ రెడ్డి



**బీబీనగర్ రూరల్, ఫిబ్రవరి 12(జనంసాక్షి)**

బీబీనగర్ మండలం పడమటి సోమవారం గ్రామంలో శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం వారిని శాలువాతో ఆలయ కమిటీ చైర్మన్ సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యెర్కలా సుధాకర్ గౌడ్,రైతు బందు సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, బీబీనగర్ మండల్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ పడమటి సోమరం సర్పంచ్ బద్దం అంజయ్య మరియు ఉప సర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ కుమార్ గౌడ్ , బీబీనగర్ మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్ ,రహీం ఖాన్ గూడ సర్పంచ్ నవ్వ శృతి అరవింద్ గారు ,లోకదాస్ ఉప్పలయ్య, కట్ట మాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి



సూర్యాపేట(జనంసాక్షి):

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, కార్మికులకు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ తీవ్రంగా విమర్శించారు. లేబర్ కోడ్స్, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గురువారం దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు, ఐఎన్టియుసి , తెలంగాణ రైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను హరించిందని విమర్శించారు.స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్లు దాటినా కూడా కార్మికులు కనీస వేతనానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐటిసి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ కెవి రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని అమలు చేసి,నెలకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల జీవనంలో మార్పులు వచ్చాయని గుర్తు చేశారు.కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య:రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్




**మర్రిగూడ, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నశించాలి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని రైతాంగ సమస్యను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య× రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మర్రిగూడ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా సిఐటియు కార్యాలయం నుండి మర్రిగూడ బస్టాండ్ వరకు అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, ఆశా వర్కర్స్,తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, బిల్డింగ్ రంగం కార్మికులుర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మరియు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనిడిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని సెర్ప్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ర్యాలీలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నీలకంఠం రాములు, రైతు సంఘం మండల నాయకులు కొట్టం యాదయ్య, ఎరుకలి నిరంజన్ జక్కలి అంజయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రజిత, సువర్ణ,శోభ,గౌరారం లక్ష్మి ఆశా యూనియన్ నుండి మట్టం భాగ్యమ్మ జంపాల వసంత తదితరులు పాల్గొన్నారు.



# నూతన లేబర్ కోడ్ విధానానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాల రిలేనిరాహారదీక్ష

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :– కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ గురువారం ఐటీసీ పీఎస్ పీడీకి చెందిన కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రిలేనిరాహారదీక్ష చేపట్టారు. ఐటీసీ గేటు వద్ద నిర్వహించిన ఈ దీక్షా శిబిరాన్ని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్, సీఐటీయూ జిల్లా నాయకులు ఏజే రమేష్ ప్రారంభించారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్ విధానంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలేనిరాహారదీక్ష శిబిరం వద్ద కార్మిక నాయకులకు బీఆర్ఎస్ పాటు ఇతర పార్టీల నాయకులు మద్దతు పలికారు. దీక్ష చేపట్టిన వారిలో గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, సెక్రటరీ ముక్కు జీవన్రెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు, బీఆర్టీయూ నాయకులు సానికొమ్ము శంకర్రెడ్డి, అజీమ్, టీఈయూ నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు వీరన్న, సోమిరెడ్డి, నరేంద్ర, సతీష్, లక్ష్మీలు పాల్గొనగా దీక్షా శిబిరానికి సీనియర్ కార్మిక నాయకులు మారం వెంకటేశ్వర్రెడ్డి, గోనె దారుగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, పాటి అశోక్, భూక్యా కృష్ణ, సతీష్, దాసు, శ్రీకాంత్, శంకర్, భద్రు, కుమార్, కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, పూర్ణ, పంగి సురేష్తో పాటు ఇతర పార్టీల నాయకులు సర్పంచ్లు కిషోర్నాయక్, కొండమ్మ తదితరులు మద్దతు పలికారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని భద్రాచలం సబ్కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠకు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఐటీసీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

## సర్పంచ్ పందుల వెంకటయ్య గౌడ్

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):**

గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యమని గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని సర్పంచ్ పందుల వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలో పంచాయతీరాజ్ ఏఈ ఇందిర, సెక్రటరీ సరస్వతి, గ్రామ పాలకవర్గంతో కలిసి నూతన అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసి నూతన భవనానికి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ చిన్న అడిశర్లపల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తానన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం జ్యోతి, వార్డు సభ్యులు కూర దేవేందర్, భూతరాజు లక్ష్మయ్య, ఇంద్రకంటి సత్యనారాయణ, ఇస్లావత్ సురేష్, తోట నరసింహ నీలా శివయ్య, భాస్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

## సులానగర్ పిహెచ్సి ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్





**టేకులపల్లి,ఫిబ్రవరి 12(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.రోగులకు అందుతున్న సేవలను స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని మందుల నిలువ వివరాలు, రోగులకు అందిస్తున్న రక్త పరీక్షల వివరాలు, ప్రసవాల సంఖ్య, హై రిస్క్ గర్భిణీల వివరాలు, వారికి అందుతున్న సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించి, లక్ష్యసాధనలో సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. అనంతరం టేకులపల్లి లోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులతో ప్రేమపూర్వకంగా ఉండాలని ఆదేశించారు అనంతరం టేకులపల్లి మండల కేంద్రంలోని కస్తూరాబా గాంధీ బాలికల పాఠశాలని సందర్శించి హాస్టల్ లో పిల్లలకి అందుతున్న వైద్య సేవలని అడిగి తెలుకున్నారు. వంటశాలని, స్టోర్ రూమ్ తనిఖీ చేసి తగిన సూచనలు చేశారు. అనంతరం బాలికలతో ఏర్పాటు చేసిన సమావేశం లో పిల్లలతో మమేకం అయ్యి హాస్టల్లో చదివే పిల్లలకు చక్కగా ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న చక్కటి పోషకాహారాన్ని వృధా చేయ వద్దని శరీరాన్ని పరిశుభ్రం చేసే పీచు పదార్థం అధికంగా లభించే కూరలు,పండ్లు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకో వాలని శాకాహారంలో అధికంగా లభించే మంచి ప్రోటీన్ పదార్థాలైన చిక్కుడు బఠానీలు పల్లీలు ఇతర పప్పు ధాన్యాలు ప్రతిరోజు తీసుకోవాలని, అలాగే ఎటువంటి పోషకాలు లభించని మైదా అధిక షుగర్ రకరకాల కలర్స్ తో తయారు చేసే జంక్ ఫుడ్ ఆహార పదార్థాలైన నూడిల్స్, పానీ పూరి, చిప్స్, కూల్ డ్రింక్స్ కేకులు, ఐస్ క్రీమ్స్ తీసుకోవద్దని అపరిశుభ్రమైన వాతావరణం లో అమ్మే ఎటువంటి ఆహార పదార్థాలు తాగు నీటిని తీసుకోవద్దని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మింగాలని, ఆహారం తీసుకునే ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత ప్రతిసారి పరిశుభ్రంగా చేతులు కడుక్కోవా లని ప్రతి విద్యార్థి చక్కటి పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మంచి రోగ నిరోధక శక్తిని కలిగి ఉండి చదువుల్లో ఆటల్లో అత్యుత్తమమైన ఫలితాలను సాధించొచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల తో లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కందుల దినేష్, డాక్టర్ కంచర్ల వెంకటేష్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మోహన్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంతు, ఉపాధ్యాయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం టెండర్ ఖరారు

**మేళ్లచెరువు (జనంసాక్షి)** శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు ( జాతర) సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉత్తర్వులు అనుసరించి భక్తులకు అన్నప్రసాదం సప్లై చేయుటకు గాను టెండర్లను సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ నందు అదనపు కలెక్టర్ సీతారామారావు షిల్డ్ కవర్ ను సమక్షంలో తెరవడం జరిగిందన్నారు. ఈ టెండర్లను అతి తక్కువ ధరకు కోడ్ చేసిన శాగం రెడ్డి గోవింద్ రెడ్డికి కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ నియమ నిబంధనలు ప్రకారం నాణ్యమైన భోజనాన్ని భక్తులకు అందించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు. పర్యవేక్షణచేసేందుకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని ఈవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెండ్లి లచ్చయ్య ఈవో శంబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### భద్రాచలం మొబైల్ కోర్టును రద్దు చేసిన

# జీవో ని రద్దు చేయాలి

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**భద్రాచలం ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం మొబైల్ కోర్టును రద్దు చేసిన జీవో ఆర్. టి నంబర్ .70 కి సంబంధించిన జీవోను వెంటనే రద్దు చేయాలని కోరుతూ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు కి గురువారం భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు వినతిపత్రం అందజేశారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఏఐ ఎల్ యు)భద్రాచలం యూనిట్ ఆధ్వర్యంలో భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదు లందరు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నీ కలిసి సమస్యకు సత్వర పరిష్కారం కోరుతూ పిటిషన్‌ను సమర్పించారు. వెంటనే స్పందించిన శాసనసభ్యులు సంబంధిత రెవెన్యూ మంత్రి, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్మిక హక్కులను కాపాడుకుందాం

## బూర్గంపహాడ్లో ర్యాలీ, ధర్నా

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశవ్యాప్తంగా కార్మిక హక్కులను కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసేలా నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని వీటిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. మహాత్మగాంధీ పేరుతో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, కేంద్రం 90శాతం నిధులు రాష్ట్రాలకు ఇవ్వాలన్నారు. నూతన విద్యుత్ బిల్లు నూతన విత్తన చట్టం రద్దుచేయాలని, కనీసవేతనం రూ.26వేలు కార్మికులకు ఇవ్వాలని, పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయా కార్మిక సంఘాల నాయకులతో కలిసి తహశీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులతో పాటు ఆయా కార్మిక సంఘాల నాయకులు గుంటక కృష్ణ, కందుకూరి నాగేశ్వరరావు, అనసూర్య, నాగమణి, బుచ్చమ్మ, భారతి, విజయ, పద్మ, బుజ్జి, పుష్ప, వెంకన్న, భాస్కర్, సాయి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదు

## సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ మండలం ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే తిరుగుబాటు తప్పదని మలిదశ ఉద్యమకారుడు టియుజెఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు .ఆయన గురువారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ అనేక పోరాటాల తోటి త్యాగాల తోటి కొట్లాడు తెచ్చుకున్న రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించినందున ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తామని మేనిఫెస్టోలో పెట్టినందున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ఉద్యమకారులు కీలకపాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దాటినప్పటికీ నేటి వరకు ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేదని వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా జీవో జారీ చేయాలని లేకుంటే తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు.

# కార్మిక హక్కులను హరిస్తున్న మోడీ ప్రభుత్వం



**నూతనకల్ ఫిబ్రవరి 12 ( జనంసాక్షి) :** మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో బాగంగా ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజా,కార్మిక విధానాల ను అనుసరిస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకోవచ్చిందని ,ఇవి కార్మిక హక్కులను హరించే విధంగా ఉన్నాయని తక్షణమే రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామీణ పథకం కొనసాగించాలని 8 గంటల పని విధానం అమలు చేయాలని 12 గంటల పని విధానంను పెంచి కార్మికులపై పని భారం మోపుతున్నారని అన్నారు ప్రతి కార్మికుడికి పిఎఫ్,ఈఎస్ఐ,బోనస్ అమలు చేయాలని విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని విత్తన చట్టాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు తక్షణమే ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే నిరంతరంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దగ్గుల మల్లయ్య,బాణాల వెంక రెడ్డి, ముప్పాని సుదర్శన్ రెడ్డి, పోలగాని రమేష్, కూసు ఉప్పలయ్య, ఉప్పునూతల రాజు,పులుసు రమేష్, ఉప్పుల మనోహర్, పెయింటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాతంగి సతీష్, పాల్వాయి గణేష్, నాగరాజు, శ్రీను. గంగాధర్ విజయ్,మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎల్ రమేష్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు పోరాడుదాం

## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 12:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని ఐఎఫ్‌టియు, న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం పోచంపల్లి కేజీబీవీ నాన్-టీచింగ్ వర్కర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ, కొత్త కార్మిక చట్టాలు కార్మికుల హక్కులను బలహీనపరుస్తాయని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని పెంచే అవకాశం, సంఘ హక్కుల పరిమితి వంటి నిబంధనలు కార్మికులకు నష్టమని తెలిపారు. కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ టి యు నాయకులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, కొత్త బాబు, పోతగల బాలయ్య, కట్ట కవిత, చుక్క రాజేశ్వరి, అణువు లక్ష్మమ్మ, దేవరాయ లక్ష్మి,పొట్ట శోభ, శాపాల లావణ్య, సుర్వి హేమవతి, మాధురి, నాగమణి, లత, గిరిజ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితురాలి కుటుంబానికి సహాయం చేసిన మిత్రులు

**వలిగొండ మండలం ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** వలిగొండ మండలం ఉజ్వల పాఠశాల 2012 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ స్నేహితురాలు భర్త మరణించగా. ఆమె కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. మిత్రులు కలిసి 54,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.



# బంద్ విజయవంతం

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**

కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తీసుకువచ్చిన కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన దేశ వ్యాప్త బంద్ లో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పతల ఏడుకొండలు మండల నాయుకులు వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయినది.ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలుకు అండగా ఉంటూ 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం దురదృష్టకరమని అన్నారు.విద్యుత్ సవరణ 2025 చట్టం వెంటనే రద్దు చేయాలని ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టకూడదు అని విద్యుత్ ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని అన్నారు.కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ 45 రోజులు లోపల చేయాలని అన్నారు.ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగి కొత్త పథకాన్ని రద్దు చేయాలని అన్నారు.పలు డిమాండ్లుతో మండల ప్రధాన సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి బంద్ ను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భారతి,శ్రీదేవి ఆశావర్కర్లు,మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొన్న స్కీమ్ వర్కర్లు

**టేకులపల్లి,ఫిబ్రవరి 12(జనంసాక్షి):**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా సమ్మె లో పాల్గొన్న స్కీమ్ వర్కర్లు, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారని అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లను అమలు లోకి తెచ్చారని రైతులకు నూతన విత్తన చట్టం,నూతన విద్యుత్ చట్టం తేవడం వల్ల రైతాంగం, వ్యవసాయ కూలీలు నష్టపోతున్నారని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వీబీజీ రాంజీ పథకం అమలు చేస్తున్నట్లు దీనివల్ల ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని సిఐటియు జిల్లా నాయకు రాలు మధ్యాహ్న భోజన పథకం కార్మికయూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా తెలిపారు. పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం టేకులపల్లి తహసీల్దార్ కి కేంద్రం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను, నూతన విద్యుత్ చట్టం,విత్తనచట్టం రద్దుచేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో సిఐటీయూ టేకులపల్లి మండల కన్వీనర్ హైమావతి సీఐటీయూశకుంతల,నాగలక్ష్మి, మజహరి, ఏఐటీయుసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## హస్తం గుర్తుకి ప్రజల నుండి

# విశేష స్పందన లభించింది

### కాంగ్రెస్ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు

**మధిర, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):**



మధిర మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని,22 వార్డుల్లో కాంగ్రెస్ గాలి వీచిందని, కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ స్థానానికి గెలవబోతున్నారని ఆ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు ఇల్లందలపాడు కాంగ్రెస్, టిడిపి నేతలు, కార్యకర్తలకు,వార్డు ఇన్చార్జిలకు ఆయన ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిరలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వైపు ఓటర్లు ఎంతో చైతన్యవంతంగా ఆలోచన చేయటంతో హస్తం గుర్తుకి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు.రేపు జరగబోయే ఓట్ల లెక్కింపులో ప్రజల తీర్పు స్పష్టంగా వెల్లడవుతుందని,మధిర అభివృద్ధిలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించబోతోందని ఆయన స్పష్టం చేశారు.

# మహాశివరాత్రికి మధిర నుండి దాములూరు

### - కూడలి జాతరకు ప్రత్యేక బస్సులు

**మధిర, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):**



మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన మధిర నుండి దాములూరు- కూడలి జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేదీ(ఆదివారం )తెల్లవారుజామున ఉదయం 3:00 గంటల నుండి మధిర బస్టాండ్ నుంచి అందుబాటులో ఉన్నాయని అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయి పోయేంత వరకు కూడా దాములూరు-కూడలి నుంచి మధురకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని మధిర మరియు పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.భక్తులు రద్దీని అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోంది

### కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేపాక శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల కేంద్రంలో భారీ ప్రదర్శన

**చర్ల జనంసాక్షి :** దేశ సంపదను, కార్మికుల శ్రమను దోచుకోవడం కోసమే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కొత్త చట్టాలను తీసుకొచ్చిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ విమర్శించారు, గురువారం నాడు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు వందలాది మందితో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేశారు,అనంతరం పాయం రాదాకుమారి అద్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భారత దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కార్పోరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోందన్నారు. దేశ ప్రయోజనాల కాపాడలేని మోదీ ప్రభుత్వం పై కార్మికులు , రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు , కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా మన దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే నూతన విత్తన ముసాయిదా బిల్లు మరియు విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, దేశ భద్రతకు అత్యంత ప్రమాదకరమైన "సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్ఫార్మింగ్ ఇండియా (శాంతి) యాక్ట్" ను ఉపసంహరించుకోవాలని ఇది ప్రైవేట్ మరియు విదేశీ సంస్థలు లాభాపేక్షతో అత్యంత ప్రమాదకర అణు విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రవేశించడానికి వీలు కల్పిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించే MGNREGA పునరుద్ధరించాలని వికసిత్ భారత్ రోజ్గార్ మరియు అజీవిక మిషన్ (గ్రామిన్) చట్టం, 2025 రద్దు చేయాలని ,బీమా కంపెనీలలో 100 FDI నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, ఖాళీగా ఉన్న 65 లక్షల, ప్రభుత్వ రంగ పోస్టులను భర్తీ చేయాలని ,అంగన్వాడీ, ఆశా, మద్యాహ్న బోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు,, ఎన్హెచ్ఎం వైద్యులు మరియు నర్సులను పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు విజయశీల, మండల కన్వీనర్ పాయం రాదాకుమారి,





తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బందెల చంటి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కారం నరేష్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు కళ్యాణ్, విజయ్, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి స్వరూప, ఆశావర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఎం.సుజాత, రాంబాయి,మద్యాహ్న బోజన కార్మికుల సంఘం మండల అద్యక్ష, కార్యదర్శులు శ్యామల సమ్మక్క,నిరోషా,వివోఏల సంఘం మండల నాయకులు అనురాధ,రవి, గణేష్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి కోడి రెక్కల నాగరాజు, సత్తిరాజు, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# ఉండేటి ప్రసాద్ విగ్రహావిష్కరించిన ఎమ్మెల్యే కోరం

### ఎమ్మెల్యే తో పాటు ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**టేకులపల్లి,ఫిబ్రవరి 12(జనంసాక్షి):**

టేకులపల్లి మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఉండేటి ప్రసాద్ విగ్రహాన్ని సులానగర్ గ్రామంలో ఆయన కుమారులు ఉండేటి రమేష్,సులానగర్ గ్రామపంచా యతీ ఉపసర్పంచ్ ఉండేటి చెన్నయ్య ఏర్పాటు చేశారు. గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రసాద్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రసాద్ మార్చి 19, 25 వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంఘటన మండల ప్రజలకు విధితమే. సుమారు 35 సంవత్సరాలుగా ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయాల్లో పాల్గొని అంచెలంచెలుగా కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్గా, ఎంపీటీసీగా, వైస్ ఎంపీపీగా ఎదిగి మండల ప్రజలకు ఎంతో విశ్వాస పాత్రునిగా మెలుగుతూ ప్రజల ఆదరాభిమానాన్ని పెంచుకున్నారు. దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించడం ప్రతి ఒక్కరిని కలచివేసింది. ప్రసాదు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి, పులి సైదులు, కాలే ప్రసాదరావు,



నర్సింగ్ లక్ష్మయ్య, ఈది గణేష్, బానోత్ శంకర్, బానోతు రవి, చేతుల నాగేశ్వరరావు గుండా రవీందర్ రెడ్డి, బానోత్ లక్పతి, వజ్జా బాబు, కుమ్మరి గురవయ్య, భూక్య సైదులు నాయక్, భూక్య తావూరియా నాయక్, భూక్య దేవా నాయక్ తదితరులుఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

○హక్కులను కాలరాసేందుకే నూతన కార్మిక చట్టాలు
○కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం
○ సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక రైతుల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక లోకం కదం తొక్కింది. పది కేంద్ర కార్మిక సంఘాలు, కర్షకులు ఎన్నో పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని కార్మికులు ఆందోళన బాట పట్టారు. మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, అంబానీ, ఆదానీలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో మహా ధర్నాను నిర్వహించారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు ఎండగడుతూ సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. కార్మికులు సమ్మె చేసే హక్కులను కాలరాస్తూ అమెరికా సామ్రాజ్య విధానాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం వెంటనే తమ కార్మిక కర్షక వ్యతిరేక వైఖరి మార్చు కోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమంలో వామపక్ష పార్టీలు భాగస్వామ్యం అయ్యి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు. అనంతరం ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి మాట్లాడుతూ నూతన కార్మిక చట్టాల కారణంగా కార్మికులు వారి కనీస హక్కులను కోల్పోతున్నారని అన్నారు. పనికి తగ్గ వేతనం, సెలవులు, నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని వివరించారు. మేనేజ్మెంట్ వారి పరిశ్రమలో పని చేసే ఉద్యోగిని హైర్ అండ్ ఫైర్ విధానంలో తీసుకొనే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం హక్కుల సాధనకు ఉద్యమిస్తే వారిని తొలగించే ప్రమాదంలో ఉద్యోగులు ఉంటారని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు పొందలేని పరిస్థితి భవిష్యత్‌లో రాబోతోందని ఈ నూతన కార్మిక చట్టాల ద్వారా వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యూనియన్లను ఏర్పాటు చేసుకునే హక్కును సైతం కోల్పోతారని అన్నారు. కార్మికుల హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు. రైతు ఉద్యమమే స్ఫూర్తిగా కార్మికులందరం ఉద్యమిద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోమ్లా నాయక్, ఆర్టీసీ మొహినుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమోని మల్లయ్య, తాపీ సంఘం అధ్యక్షులు ముదిగొండ లక్ష్మయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభారాణి, జ్యోతి, మాణిక్యమ్మ, వెంకటమ్మ, జయంతి, సుజాత, పద్మ, శాంతాబాయి, హరి, రాంబాబు, కృష్ణయ్య, బాలు, సోమ్లా, నాను, శంకర్, చరణ్ రెడ్డి, అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్లలకు దోచిపెడుతున్న

# మోడీ విధానాలను ప్రతిఘటిద్దాం

○పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం
○సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ



**నాంపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** దేశ ప్రజల రెక్కల కష్టంతో పోగుబడ్డ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు దోచి పెడుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించడం కోసం కార్మిక వర్గం ప్రజలు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ నిరసన ర్యాలీ, రాస్తారోకో అనంతరం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో పోగుపడ్డ ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేటు పెట్టుబడిదారులకు దోచిపెట్టడం కోసమే పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చారని విమర్శించారు. వందేళ్ళ క్రితం ఏ హక్కులు లేని నాడే సాధించుకున్న కార్మిక వర్గం ఉన్న హక్కుల్ని తీసేస్తే బిజెపి ప్రభుత్వానికి శంకర్ గిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు.11 ఏళ్ల బిజెపి పాలనలో కార్మిక వర్గం మే కాదు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలందరి మీద వారి సంక్షేమం మీద తీవ్రమైన దాడి బిజెపి చేస్తుందని ఈ విధానాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పేరుతో వ్యవసాయ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ఒక స్కీమ్ తెచ్చారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ల సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామవత్ కవిత భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు అబ్బన బోయిన వెంకటయ్య, రేవెల్లి శివ బుడిగ యాదగిరి కొమ్ము కొండలు నల్లగంటి కృష్ణయ్య బచ్చనబోయిన లక్ష్మయ్య, బుషిపాక వెంకటయ్య,, గంటేల రవి, కాదపాక మరియమ్మ దండిగా కొండలు రేవెల్లి బాలు సల్వాదు అయోధ్య యాదమ్మ అనిత అంజమ్మ అరుణ అందాలు మమత సైదమ్మ గిరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ హయాంలో గ్రామాలు అభివృద్ధి

○ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం
○ రైతులకు 24గంటల కరెంట్ ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీది
○ బిఆర్ఎస్ పార్టీ హయాంలో మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు
○ పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్
○ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
○ ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా
○ బీఆర్ఎస్ చీఫ్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచి
○ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**పి.ఏ.పల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం పి.ఏ.పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు విష్ణు తోపాటు వార్డు సభ్యులు, 200మంది,అంగడిపేటకు చెందిన100 మంది, అంగడిపేట తండాకు చెందిన 150మంది భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది అని ఆయన తెలిపారు.అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలను ఇచ్చింది.ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసింది అని ఆయన తెలిపారు.మహిళలకు,యువతకు,రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తున్నారు అని ఆయన అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు.కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిందన్నారు.బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు.సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు,పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు.ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం,వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు.కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు.అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు.రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే దృఢ సంకల్పంతో రైతు బంధు,రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు.ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు.పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు. వితంతువులు,ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు,బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు.దశాబ్దాల భూవివాదాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లురి వల్లపు రెడ్డి,సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,రాయన నబోయిన శ్రీను,రాజేందర్ రెడ్డి,మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహా,మాద సుధాకర్ గౌడ్,తోటకురి పరమేష్, దేపావాత్ నరేందర్,బొడ్డుపల్లి మహేందర్,గోలి గిరి,ఎర్ర యాదగిరి,వంగాల కృష్ణా రెడ్డి,నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి,రమావత్ దామోదర్,తదితరులు ఉన్నారు.

